# శ్రీ రమణ జ్యోతి
ఆగస్ట్ 2022
ఈ సంచికలో ...

# Sri Ramana Jyothi
August 2022
IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | డా॥ కే.యస్. గారి 97వ ప్రవచనం | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| 2. | శ్రీదేవీ కాలోత్తర జ్ఞానాచార విభాగము | తాడిమేటి సత్యనారాయణ | 11 |
| 3. | శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు (శ్రీ దేవరాజ ముదలియార్) | జి. శ్రీహరిరావు | 18 |
| 4. | శ్రీ భగవాన్ రమణ మహర్షి భక్తాగ్రేసరులు | మల్లాది ఫణిమాల | 24 |
| 5. | Overcoming Fear | Dr K Subrahmanian | 30 |
| 6. | Ashtavakra Gita - 3 | V Krithivasan | 39 |
| 7. | Bhagavan's Satsang | TRA Narayana | 43 |
| 8. | Chadwick | NRS Manian | 49 |


## Events in Sri Ramana Kendram in August 2022

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
3. 24th - Punarvasu Satsang - 6.30 - 7.30 p.m.
4. 1st September - Bhagavan's Advent Day

(పాఠకులు దయచేసి తమ ఫోన్ నంబరు,e- మెయిల్ అడ్రెస్, శ్రీ రమణకేంద్రం ఆఫీసుకు వెంటనే ఫోన్ చేయగలరు)

(Readers are requested to kindly intimate the Sri Ramana Kendram Office, their Phone Number and e-mail address)

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# ఈ ప్రపంచం మనమే

డా॥ కే.యస్. గారి 97వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

శాశ్వతమైనదీ, యథార్థమైనదంటూ ఏదీ లేదు. సంబంధాలతో సహా అన్నీ మారుతుంటాయి. కొంతకాలం స్నేహపూర్వకమైనది గానూ, తరువాత శత్రుత్వమైనది గానూ అనిపిస్తూ వుంటుంది. 'మాయ' కారణంగా ఈ సంబంధాలు మారుతుంటాయి. ఈ ప్రపంచం మనకు వెలుపల వుందనేది భ్రమ. పొరబాటున నమ్ముతుంటాం. ఆదిశంకరాచార్యులు "మనసు, శరీరం, ఆ తరువాత ప్రపంచం అనుకుంటారు. వీటన్నిటి అడుగున ఆత్మన్ అన్నది ఒకటున్నది. మనసు నిరంతరం మారుతూనే వుంటుంది. ఈ పరిశుద్ధమైన ఆత్మ మొత్తం విశ్వానికి మూలం, దేనివల్ల కూడ ప్రభావితం కానిది. మనసు ఆత్మ నుండి వేరుపడుతూ మళ్ళీ అందులో లీనమౌతూ వుంటుంది." మనసు యొక్క ఈ చర్యలు - చేష్టలు మనల్ని కలతపెడుతుంటాయి, దుఃఖాన్ని కలిగిస్తూ వుంటాయి. ఆత్మ లేదా చైతన్యం మాత్రం ప్రభావితం కాదు.

## లోపలే ఉన్నది

మన పూర్వీకులు ఈ మొత్తం ప్రపంచం ఒకటేనని నమ్మారు. అది మనకు బాహ్యంగా కాదు, మనలోపలే వుందన్నారు. ఈ విషయాన్ని మనం దృష్టిలో వుంచుకుంటే, ఒత్తిడి తక్కువగా

వుంటుంది. ప్రపంచం బాహ్యంగా వున్నదని అనుకుంటాము. కాని అది నిజం కాదు, ఎందుకంటే ప్రతి ఒక్కటీ ఆత్మలో వున్నదే. మరి అంతా ఆత్మలో వున్నప్పుడు నేనూ ఆత్మలో వున్నాను, ఈ ప్రపంచమూ ఆత్మలోనే వుంది. అంటే నిశ్చయంగా, నేను ఈ ప్రపంచం నుండి వేరు కాను. నేనే ప్రపంచం. ఈ విషయం మన అనుభవంలోకి రాని కారణం, మనం శరీరంతో మమేకం చేసుకోవడమే. నేను శరీరాన్ని అనుకుంటాను. అందుకే మనం మిగత ప్రపంచం నుండి వేరు అన్న భావనలో వుంటాం. నేను, ప్రపంచం వేరు వేరు అని తలుస్తాం. ఈ ''మాయ'' లేదా భ్రమ తొలగి పోవాలంటే, నేను ఈ శరీరాన్ని అన్న అభిప్రాయం నుండి బయటకు రావాలి.

ప్రతి రోజూ మనం గాఢ నిద్రలో వున్నప్పుడు, కొన్ని గంటలపాటు శరీరాన్ని గురించిన స్పృహ నుండి బయట పడతాం. ఆ సమయంలో ప్రపంచాన్ని గురించి, మనసు, శరీరాన్ని గురించినవి ఏవీ ఎఱుకలో వుండవు. గాఢనిద్ర నుండి మేల్కొన్న తరువాత, మనం సంతోషంగా వుండి బాగా నిద్రపోయామని అంటాం. అంటే మనసు ఆత్మలో లీనమైనప్పుడు అసాధారణమైన ఆనందం కలుగుతుంది. తిరిగి మేల్కొన్న క్షణంలోనే మనసు రంగంలోకి వస్తుంది. మనసు, శరీరం ఒకేసారి తిరిగి ప్రత్యక్ష మౌతాయి, మనం ఈ శరీరమే అన్న ఆలోచన కారణంగా, ప్రపంచం, శరీరం, మనసు వేరు, వేరు అన్న తేడాలుగా మనం భావిస్తామని శ్రీశంకరాచార్యులు అంటారు. పలు మార్గాల ద్వారా మనం శరీరం

కాదన్నది మననం చేసుకొనడంతో ఈ విశ్వంతో సహా అన్నీ శుద్ధ ఆత్మయే నన్న ఎఱుక కలుగుతుంది.

## ఉన్నది అద్వైతమే

ప్రపంచానికీ, మనకూ మధ్య ఏ భేదమూ లేదు. 'ద్వైత' అంటే 'రెండు' అని అర్థం. 'అద్వైత' అంటే 'ఒకటే' 'మరింకేదీ లేదు' అని అర్థం. ప్రపంచం అని మనం భావించేది భ్రమ, మాయ. మనం శరీరంతో మమేకం అన్న భావన తొలగిపోతే, మనల్ని అన్నిటిలోనూ, అన్నీ మనలోనూ దర్శించగలుగుతాం. అంతటా ఆత్మయే అన్నది గుర్తిస్తాం. ఆ అనుభవాన్ని పొందిన తరువాత, ఇక కోరడమన్నది వుండదు. అన్నీ ఆగిపోతాయి. ఇప్పటిలాగ మనసు ప్రవర్తించదు. శాంతి ఏర్పడుతుంది. అందుకే జ్ఞానిని 'స్థితప్రజ్ఞుడు' అని అంటారు. "ఆత్మన్యేకాత్మనా తుష్టః స్థిత ప్రజ్ఞస్తదోచ్యతే" (భ.గీ. 2-55)

స్థితప్రజ్ఞుడంటే ఎవరు? మనసు ఆత్మలో పూర్తిగా లీనమైన కారణంగా, మనసు ఊగిసలాడక వుండే వ్యక్తి. 'ఏకత్వ' స్థితిని గుర్తించడానికి - అద్వైతం, ద్వైతం కాదని తెలుసుకునేందుకు - శరీరమే మనం అన్న దృక్పథాన్ని వర్జించడమే మార్గం. ఏసుక్రీస్తును శిలువ వేసినప్పుడు ఆయన "ప్రభూ! నన్నెందుకు యిలాగ వదిలేశావు?" అంటూ కొద్ది క్షణాల్లోనే మళ్ళీ "తండ్రీ! వాళ్ళు ఏమి చేస్తున్నారో తెలుసుకోలేని వారు, వాళ్ళను క్షమించు", అని అన్నాడు. అదే అసలైన సానుభూతి, దయ. అలాగ మనం అనగలమా? మనమైతే పెద్దగా కేకలు వేస్తూ, ఇంకా ఎన్నో చేసి వుండేవాళ్ళం.

శరీర స్పృహ లేకుండ మొత్తం విశ్వాన్ని ఏకమైనదిగా గుర్తించ గలిగినపుడే అది సాధ్యమౌతుంది. తనను శిలువ ఎక్కించిన వాళ్ళను శత్రువులుగా ఆయన భావించలేదు.

## ప్రవర్తనలో మార్పు

మనమే ఈ ప్రపంచం అన్న సత్యం తెలుసుకుంటే మనం జ్ఞానులం కాలేము గాని, అది మన ప్రవర్తన తీరుపై గొప్ప ప్రభావాన్ని చూపుతుంది. ఆ అనుభూతి కలిగినప్పుడు క్షణం నుండి కొద్ది కాలంపాటు మాత్రమైనా సరే, మన రోజువారీ చర్యల్లో మార్పులను తీసుకు వస్తుంది. ఏ ఒక్క దాని నుండి కూడ నేను భేదం కాదు, నేను తప్ప ఏమీ లేదన్నప్పుడు వారి పట్ల కక్ష, పగ అన్నవి వుండవు. కాని, ఏ విధమైన ఆకర్షణ, కూడ మన దగ్గర కావాలన్న వాంఛ కాని వుండవు. అప్పుడు శాంతి తప్ప మరేదీ వుండదని శంకరులు అన్నారు.

మనసు (అదీ ఆత్మయే)తో గమనించేది ఈ ప్రపంచం యొక్క వికృత రూపం మాత్రమే. గురుకృపతో అలాగ మనసు ఆత్మలో లీనమైతే ఏకత్వం అనుభవంలోకి వస్తుంది. ఆ స్థితిలో మనం మనల్ని తక్కువైన వారిగా అంచనా వేసుకోము. గొప్ప, చిన్న అన్న భేదము లేకుండ ప్రతి ఒక్కటీ, ఆత్మ, అంతా బ్రహ్మన్ అని తెలియ వస్తుంది.

## అంతా బ్రహ్మమే

శంకరులు ఈ ప్రపంచం ఒక 'మాయ' అన్న సత్యాన్ని

తెలపడాన్ని విమర్శించేవారు ఒక విషయాన్ని విస్మరిస్తారు. ఆయన ''మన పరిమితమైన మనసుతో ఈ ప్రపంచాన్ని అంచనా వేయడం ఆపిన క్షణంలో, విశ్వాన్ని మొత్తం ఆత్మగా పరిగణిస్తే, ''సర్వం బ్రహ్మమయం జగత్'' అన్నది తెలియవస్తుందని అన్నారు.

శ్రీరామకృష్ణ పరమహంసను కలవడానికి స్వామి వివేకానందను తీసుకు వెళ్ళిన ఒక స్నేహితుడు పరమహంస ఒక ముచ్చటైన యోగి గాని కొద్దిగా 'మతి భ్రమించిన వ్యక్తి' అని అన్నాడు. వారిద్దరూ సందర్శకుల వరుసలో ముందుకు వెళ్ళారు. డా. వివేకానంద స్నేహితుడు రామకృష్ణులతో తన స్నేహితుడు నరేన్‌ను తోడు తీసుకొచ్చానన్నాడు. అప్పటి వరకు వివేకానందను ఎప్పుడూ చూడని రామకృష్ణులు, ఆయన కళ్ళలో సూటిగా చూస్తూ, ''ఓహో! నీవు వచ్చావా, నరేన్! నేను నీ కోసం చాలా కాలం నుండి వేచి చూస్తున్నాను'' అని అన్నారట. వివేకానందుడు తన స్నేహితునితో ''ఈయనకు కొంచెం పిచ్చి అన్నావు. ఇతను పూర్తిగా పిచ్చివాడు'' అన్నాడట. నన్నెప్పుడూ చూడలేదు. కాని నా కోసం కాచుకున్నాను అంటున్నాడు'' అన్నాడట.

ఒక రోజున వివేకానందుడు రామకృష్ణులతో ''మనుష్యులు, మొక్కలు, జంతువులకు ఆత్మలుంటాయి అవి కూడ ఆత్మ, భగవంతుడే. రాళ్ళు, ఈ కుర్చీ ఇవన్నీ కూడ ఆత్మన్‌లని ఎలా చెప్పగలరు?'' అని అడిగాడు. వివేకానందుడిని తన దగ్గరకు రమ్మని రామకృష్ణులు పిలిచారు. ఆయన తన కుడికాలి బొటన వేలును

వివేకానందుని  కుడికాలి బొటన వేలిపై ఉంచి నొక్కాడు. అప్పుడు వివేకానందునికి ఏమో జరిగింది. ఈ ప్రపంచం అంతా ఒక్కటే అన్న గొప్ప నూతన స్పృహ అతనిలో కలిగింది. విశ్వంలో ఏ రకమైన విభజన అంటూ లేదు అన్న జ్ఞానం ఉదయించింది. ఆ తరువాత శ్రీరామకృష్ణులను వివేకానందుడు ఏ ప్రశ్నలూ వేయలేదు. అతనిలో అన్ని సంశయాలు అదృశ్యమయ్యాయి.

**అనుభవంతోనే అవగాహన**

నెమ్మదితనం, ప్రశాంతత మనం దానిని అనుభవించినప్పుడే తెలుస్తుంది. కేవలం దాని గురించి మాట్లాడేవారికి, దానిని అనుభవించిన వారికి, మధ్య వున్న ముఖ్యమైన తేడా అదే. మనం ఎంతో మాట్లాడతాం, చర్చిస్తాం. ఆఖరుకు అది అనుభవంలోకి వచ్చేసరికి మాటలు తగ్గిపోతాయి. అది ఉడుకుతున్న అన్నంలాంటి పరిస్థితి. బియ్యం ఉడుకుతున్నప్పుడు ఎంతో శబ్దం వస్తూ వుంటుంది. ఉడికిన తరువాత నిశ్శబ్దం చోటు చేసుకుంటుంది. అలాగే, మనం అనుమానాలు వున్నప్పుడు మనలో ప్రశ్నలు ఒక దాని వెంబడి ఒకటి వస్తుంటాయి.

శ్రీరామకృష్ణులను ఏదైనా ప్రశ్నలు అడిగినప్పుడు ఆయన మౌనంగానే ప్రశ్నించిన వారికి అనుభవం ఇచ్చేవాడు. తమ ‘‘భజ గోవిందం’’ శ్లోకాలలో భక్తులకు’’ ఇతరుల పట్ల ఎందుకు కోపం ప్రదర్శిస్తారు? వారికీ మీకూ ఏ భేదమూ లేదు. ఎదుటి వ్యక్తీ, నీవు ఒకటే. మరి అలాంటప్పుడు కోపపడవలసిన అవసరమేముంది?

పరిస్థితిని అర్థం చేసుకుని ప్రశాంతంగా వుండాలి'' అని సలహా ఇచ్చేవారు.

స్వామి వివేకానందుని భాషణలను చదివినప్పుడు కొందరికి మాట్లాడడమంటే ఆయనకు ఇష్టమనే అభిప్రాయం కలుగవచ్చు. కాని అది నిజం కాదు. తనకు జరిగిన అనుభవాలలో ఒక దాని తరువాత ఆయన శ్రీరామకృష్ణులతో ''నాకు ఏమీ చెప్పాలన్న కోరిక లేదు. ఇక జీవితాన్ని ధ్యానంలో గడపాలనుకొంటున్నాను. ప్రాపంచిక విషయాలపై నాకు ఆసక్తి లేదు'' అన్నారు. దానికి శ్రీరామకృష్ణులు ''కాదు. అలా నీవు వుండడానికి వీలు లేదు. నీ జీవితం వేరొక దానికై ఉద్దేశింపబడింది. మాట్లాడుతూ వుండడమే నీ ధ్యేయం అయి వుండాలి. నీ బాధ్యత తీరిన తరువాత, ఈ లోకం నుండి నీవు పిలువబడతావు'' అని జవాబిచ్చారు. సరిగా అదే జరిగింది.

**విస్తృత ఉపన్యాసాలు**

వివేకానందుడు పలు దేశాలను సందర్శించి, మన మతము, శ్రీరామకృష్ణుల వారి గురించి ఉపన్యాసాలిచ్చారు. తనకు తానుగా ఉపన్యాసాలివ్వాలన్న ఉద్దేశం ఏ మాత్రమూ లేనప్పటికి, విధి వశాత్తు, అలాగ చేయవలసి వచ్చింది. తన కర్తవ్యం పూర్తి అయిన వెంటనే, భారత దేశానికి తిరిగి వచ్చాడు. పంచాంగం తెమ్మని, కొన్ని పేజీలు త్రిప్పి, ఒక నెల, ఒక రోజు దగ్గర ఆపి, దాని క్రింద ఒక గీత గీచాడు. సరిగ్గా ఆయన దినం నాడు ఈ లోకాన్ని వదిలి వెళ్ళిపోయాడు.

మనం ప్రతి విషయానికి, ఏదో ప్రణాళిక వేస్తుంటాము. కాని మన మొత్తం జీవితానికి సంబంధించిన ప్రణాళికను ఆ ఉన్నత శక్తి ఏదో ఎప్పుడో నిర్ణయించి వుంటుంది. వ్యక్తికి ఏ సంకల్పాలు లేనప్పుడు తాను అప్పటికప్పుడు ఏ యిష్టాయిష్టాలు లేకుండ కార్య కలాపాలను ఆచరిస్తూ పోతుంటాడు.

నీవు ఈ శరీరం కావు శుద్ధ ఆత్మయే అన్న ఆలోచన, అనుభవం కలిగినప్పుడు అలాంటి ధోరణి అలవడుతుందని శంకరాచార్యులు చెప్పారు. నీవు, నేను అన్నది లేదు. ఈ ప్రపంచం శుద్ధ ఆత్మ ఒక్కటే - అద్వైతం. ఆ స్థితిని అలవరచుకొనేందుకు అందరూ కృషి చేయాలి. మిత్రుడు, శత్రువు అంటూ లేరు. పగలోనికి మారే ప్రేమ ఏమిటి? ‘‘వేరువేరుగా కనిపించేవి అంతా ఒకటే. అలాంటి భావన తాడును చూసి పాము అని భ్రమించడం లాంటిదే.

## Obituary

Sri V Subrahmanian third son of Swami Sri Ramanananda (TNV) of Sri Ramanasramam fondly remembered as Mani Anna attained the Lotus Feet of Ramana on 19 July 2022 evening.

Sri V. Subrahmanian’s contribution to Sri Ramanasramam is truly commendable. The wonderful state of the Ashram bears testimony to his excellent service to Ashram. As a helpful ever-smiling administrator, he was a shining example to all the devotees and visitors to the Ashram. His ever smiling calm countenance, warmth and kindness were such an integral part of every devotee’s Ashram experience every time one visited the Ashram. Sri Mani Anna was an epitome of kindness, humility, purity and service. Respectful homage to our dear Sri Mani Anna. Devotees of Hyderabad Sri Ramana Kendram pray to Sri Bhagavan that He may give strength to his beloved ones to bear this loss.

# శ్రీ దేవీ కాలోత్తర జ్ఞానాచారవిచార విభాగము

(గత సంచిక తరువాయి) తాడిమేటి సత్యనారాయణ

## 4వ పద్య తాత్పర్యము

అందుచే, ఈ మార్గమును అనుసరించి అభ్యసించుటలో భయములేని వాడై, అనగా ఈ కాలోత్తర జ్ఞానము వల్లనే ముక్తి లభించునను దృఢ చిత్తముతో, కొంచమైనను శంకించక, ఇతర మార్గములందును, వస్తువులందును ఇచ్ఛలేనివాడై, మంచి తీవ్ర శ్రద్ధ గలవాడై, మనస్సున, ఎటువంటి తికమకలు భ్రాంతులు లేనివాడై, జ్ఞానాభ్యాసము చేయుటలో ఎటువంటి నిరాశా నిస్పృహలు లేక, ఉత్సాహవంతుడై యుండవలయును.

## వ్యాఖ్య

"అందుచే" అని ప్రారంభించిన ఈ తాత్పర్యమునకు అర్థము: దేవీ కాలోత్తరముతో జ్ఞానము పొందలేకపోయినచో, మరే విధముగానూ అతడు జ్ఞానము పొందలేడు. కనుక నీవు భయము సందేహము లేక, ఈ మార్గమునే అనుసరింపుము అని భావము.

పైగా, మనస్సున ఎటువంటి తికమకలు కలిగినట్లయిన, అందువల్ల భ్రమలు కలిగి, సాధన పురోగతికి అడ్డంకులు కలుగును. కనుక సందేహములు లేక, తీవ్రమైన శ్రద్ధతో అభ్యాసములో ఉత్సాహవంతుడై యుండుము అని భావము. సాధనకు శ్రద్ధ తల్లి వేరు వంటిది. జ్ఞానము మనస్సు అను భూమిలో గట్టిగ నాటుకొని నిలబడుటకు శ్రద్ధ ఎంతో అవసరము.

ఈ కాలజ్ఞాన మార్గమే, మోక్షమును తప్పక యిచ్చును అను నమ్మకముతో, దానినే అనుసరించి అడ్డంకులు వచ్చినచో నిస్పృహ చెందక, ఎప్పుడూ ఉత్సాహవంతుడై యుండవలెనని చెప్పుచున్నారు.

**5వ పద్య తాత్పర్యము**

తనను తప్ప, ఇతర ఏ వస్తువుల యందు నాది అను మమకారములు లేక, ప్రాణుల యందు జీవకారుణ్యము కలిగి, ఏ ప్రాణులకు, తన వల్ల అపకారమో, భయమో, ఆపదయో కలుగ నీయక అభయమిచ్చి, ముక్తి యందు తీవ్ర ఇచ్ఛగలవాడై, యోగమునందు మనసు ఏకాగ్రత చెందిన వాడై, దేవీ కాలోత్తర మును చదివి, అందు చెప్పబడిన మార్గము నందే మనస్సును పూర్ణ విశ్వాసముతో నుంచెదవుగాక.

వ్యాఖ్య: తనకు అన్యమైన వస్తువుల మీద ఆసక్తిని చూపించు టయే మమతయగును. ముక్తి నొందుటకు అడ్డుగా నున్న అహంకారమునకు తర్వాత నున్నటువంటి అడ్డు మమకారమే. దీనిని అంతమొందించిన తప్ప ముక్తి లేదు. నాది అన్న మమకారము పోవలెను. మమకారము పోయిన పిదప వాటి యందు, ఇవి నాకు సొంతము కావే అన్న విచారము ఉండదు. కరుణతో నుండవలెనని చెప్పబడుచున్నది.

ముముక్షువు అన్నిటను దయకల్గిన వాడైనప్పుడు, అతనిని చూచి ఏ ప్రాణులకు భయము కల్గదు. సకల భూతములకు అభయస్థానముగ నుండుటయే, పరమార్థమని ఎంచి అంతటితో నిలవక, ముక్తి యందు తీవ్ర ఇచ్ఛగలవానిగ నుండుమని తెలుపుచున్నారు.

ముక్తిపై రాగముతో దేవీకాలోత్తరమును తప్ప అన్యగ్రంథములపై మనస్సును పరుగిడనీయక, ఇందు చెప్పిన మార్గమునే అనుసరించి దానిపై విశ్వాసము కల్గియుందువుగాక; అని సాధకుని ఒక్కొక్క మెట్టు ఎక్కించి ముక్తి మార్గములో తీసుకొని పోవుచున్నారు. మనస్సును పరిపరి విధాల పోనీయక ఏకాగ్ర చిత్తముతో ఒకే మార్గమున పోనిచ్చినచో పురోగతిని చెందవచ్చును.

మనస్సు యొక్క చేష్టలు అణగవలెనన్న. దానికి మందు కరుణ ఒక్కటే. కరుణచే మనస్సు శాంతించును. ఏ పని చేసినను హృదయపూర్వకముగ పూర్ణ విశ్వాసముతో చేయవలెను.

**6,7వ పద్య తాత్పర్యము**

దిక్కులు తెలియుని వేగముతో, ఉద్ధృతముగా వీచు సుడిగాలులకు సమమైన మనస్సును, ఎవరైతే (దానిని) ఈడ్చి బంధించి చలనములేని స్థితిలో నుంచు చున్నారో, అతని మహిమను గూర్చి చెప్పగలమా? నాల్గు వేదములను సృష్టించిన చతుర్ముఖ బ్రహ్మ, ప్రాణులకు తరింపచేయు మార్గమును చూపు ఆ పరమశివుడు, ముల్లోకములను మూడు అడుగులచే కొలచిన మహావిష్ణువు, దేవతల కధిపతియగు ఇంద్రుడు, దేవసేనాధిపతి యగు సుబ్రహ్మణ్యుడూ అతడే. పైగా, అతడే సకల దేవతలకు గురువైన బృహస్పతియు, యోగ సమ్రాట్టైన మహాయోగియు, సమస్త తపస్సులు చేసి వాటి సిద్ధులను పొందిన తపోధనుడును, సకల వేద శాస్త్ర పారంగతుడగు మహా పండితుడును, మహాత్ముడగు పురుష శ్రేష్ఠుడును, పరమార్థ సత్యమును నిజమైన జ్ఞానమును పొందినవాడునూ "అతడే" అగును.

వ్యాఖ్య: 'అతడే' అనిన సుడిగాలికి సమమైన మనస్సును అరికట్టి, చలనములేని స్థితిలో నిలుపగలిగినవానినే సూచించును. అతడే మహాశక్తిమంతుడు.

మనస్సును సామాన్యమైన గాలికి సమానమైనదని చెప్పక అతి వేగముగను, ఉద్ధృతముగానూ వీచే సుడిగాలి అని చెప్పబడినది. అనగా మనస్సు యొక్క ప్రాబల్యము అట్టిదియని భావము.

గాలి ప్రాబల్యము అట్లు ఉన్నచో ఎటువంటి లాభము లేక పోగా, దానికి బదులు హానికరమగును. చలనము లేనిచో దానికి గాలి అనే పేరు లేదు. అది ఆకాశమే. చలించుటయే గాలి లక్షణము. అది సరిసమానముగా సన్నగా వీచిన దానిని మారుతమనీ, చల్లటి గాలియనీ, దాని కొరకై వేచి, అట్లు వీచిన గాలిని సుఖముగ అనుభవించుచున్నాము. అదేగాలి దిక్కులంతా వీచు సుడిగాలిగా మారిన ఎంత భయంకరముగా తోచునోగదా! మనస్ చాంచల్యమును ఆ సుడిగాలికి సమమైనదని అనుచున్నారు. ఎందువల్ల ననగా ఒకసారి తలచిన దానిని మరల తలవక మారిమారి ఆలోచనలు చేసి చేసి తిరిగి తిరిగి అల్లాడుచున్నది. గాలికంటె మహావేగము కలది మనస్సు. అందువలనే మనసొక్క దానిని కట్టి బంధించి స్థిరపరచిన వానికి, సమానులైన వారెవరు? అని ఒక పట్టిక వేసి చూపించుచున్నారు. వానికే ఆ పట్టికలో చూపిన అన్ని పదవులు వచ్చి పోగవుచున్నవి. ఆ పదవులన్నియు ఒక్కొక్క ప్రత్యేకమైన ఉచ్ఛస్థితిని గల్గినవి. ఇవన్నియు ఒకనినే ఏకముగా చేరవలెనన్న (వరించవలెనన్న) దానికి తగిన అర్హతలున్న వాడెవరనగా, మనస్సును బంధించి స్థిరపరచినవాడే! మనో

నాశనమైన స్థితియే అత్యుత్తమమైన స్థితియని ఈ మాటల్లో ఈశ్వరుడు చెప్పుచున్నారు.

మనస్సు మనిషిని ఏలుచున్నది. మనస్సును ఏలుచున్నవాడు మహామనీషి, మహామనీషి అట్టి మనస్సును అరికట్టి, కీడు కలిగించు వాటిని నాశనమొనర్చి, స్తుతించి కొలుచు చర్యలను ప్రేరేపించి, మహోన్నత పదవులలో నున్న దేవుళ్ళున్న స్థితికి సమానముగ ఎదుగుచున్నాడు. ఇంకను చెప్పవలనంటే మనస్సే లేనివాడని అనవచ్చును. మనస్సు తానంతట తాను అణగదు. దానిని లాగి బంధించి అణచిన గాని అణగదు. సరిగా విచారించినచో మనస్సనేది ఒకటి లేదని తెలియును. ఇంక అలాంటప్పుడు బంధించి అణచట మేమిటి? మనః కల్పితాలే వికారములు. ఆ వికారములే అజ్ఞానము, భ్రమ. గుర్వనుగ్రహముచేత భ్రమ తొలగినచో మనస్సే లేదు, దానిని అరికట్టవలసిన అవసరమూ లేదు అని గ్రహించవచ్చును. అవిద్య నాశనము కానంత వరకు అన్నియు సత్యముగనే గోచరించును. అందువల్ల మనస్సును అరికట్టి సత్యస్థితిని పొందెదవు గాకయని యిందు బోధించబడుచున్నది.

**8,9వ పద్య తాత్పర్యము**

గాలి కంటే అతి వేగముగా చలించు స్వభావముగల ఈ మనస్సు, ఏ ఉపాయముచే స్థిరముగా నిలుపబడుచున్నదో, ఆ ఉపాయమే ముక్తి నొందు ఉపాయము. ఆ ఉపాయమే, సద్వస్తువును పొందు ఉపాయము గలవారు, పొందగలుగు సద్గుణ మగును. అదియే మంచి ప్రజ్ఞ, దృఢమైన మానసిక స్థైర్యమూ కూడా. అదియే వివేకుల స్వధర్మమగును. పైగా, పాపములను

పోగొట్టు పుణ్యతీర్థయాత్రలు, ఉత్తమమైన దానము, మంచి తపస్సునూ అదియే. ఇందు కొంచెమేని సందేహము లేదు. ఇదియే నిజమైన మార్గమని తెలిసికొనుము.

వ్యాఖ్య: మనస్సును అరికట్టుటకు ఏ ఉపాయమైన సరేయని ఇక్కడ తెలుపబడినది. మనస్సు స్థిరముగా నిలబడుటయే ముఖ్యము గాని ఉపాయము ముఖ్యము కాదని భావము. ఉపాయము గొప్పదై యుండవచ్చు. కాని మనస్సును అరికట్టనిచో ప్రయోజనమేమి. అందుచే ఉపాయము ఏదైనా సరే, మనస్సును స్థిరముగా నిలుపగలిగినచో చాల గొప్పదని అనేక ఉపమానములచే ఇందు చెప్పుచున్నారు. మనో నిగ్రహమే ముక్తికి ఉపాయము. ఈ ఉపాయమునే ముముక్షువులు అనుష్ఠించి దానిని పొందు మార్గముగా తలంచుచున్నారు.

కేవలము "నేను ఉన్నాను" అని ప్రజ్ఞామాత్రముగ వుండవలె నన్న మనస్సు అణగవలెను. అందువల్ల అదియే "మంచి ప్రజ్ఞ" యని అన్నారు. దేనికి చెదరక, దేనివల్లను జారనీయక తన నిజస్థితిలో నుండ వలెనన్న మనస్సు అణగిననే వీలగును. అందువల్ల దృఢమైన మానసిక స్థైర్యము అవసరమని తెలిపిరి.

ముక్తి నొందుటకు కాంక్షగల ముముక్షువులు అనుస్ఠించి ఆచరించవలసిన ప్రథమ కర్తవ్యము మనోనిగ్రహమే. అదే వారి స్వధర్మము. అంతకన్నను మించిన మరొక ధర్మము వేరేదియు లేదని, అదియే ధర్మమని చెప్పుచున్నారు.

ముక్తికొరకు అనుసరించు సాధనములలో చిత్తశుద్ధి అత్యవసరము. దాని కొరకై ప్రారబ్ధముచే వచ్చిన పాపములను

పోగొట్టుకొనుటకై తీర్థయాత్రలు చేయబడుచున్నవి. మనస్సణగిన, అదే తీర్థయాత్రలు చేసిన ఫలితము

మనస్సులోని కల్మషములను పారద్రోలుటకును, మమకారమును పోగొట్టుటకును దానము శ్రేష్ఠమైన సాధనమగుచున్నది. మనస్సణుగుటచే అటువంటి శ్రేష్ఠమైన దానఫలము లభించు చున్నది. దానినే "ఉత్తమదాన" మనుచున్నారు.

సాధకుడు శ్రమించి చేయు తపస్సులన్నియు, మనస్సును శుద్ధపరచి చలనము లేకుండ చేసి, స్థిరముగను ధృఢముగను నిలుచుటకు గల మనోనిగ్రహమును పొందుటకే యగును. నిజముగా తపస్సుయొక్క లక్షణము అదియే. తపస్సు చేసి పొందవలసినది మనోనాశమేగాని మోక్షము గాదు. ఎందువలన అనగా మోక్షము స్వతస్సిద్ధముగా ఎప్పుడునూ ఉన్నదే. కొత్తగా పొంద వలసినది కాదు. మోక్షమనగా విముక్తి. ప్రపంచ బంధము, పాశములనుండి విముక్తి చెందుటయే మోక్షము. ఒకడు తనకు తానే వేసుకొన్న సంకెళ్ళులాంటి బంధపాశములను నిర్మూలించుటకే తాను చేసే తపస్సంతయును. మనస్సణిగినపుడు అన్ని బంధములు ఊడిపోవుచున్నవి. అందువల్ల అదియే "తపస్సు" అని చెప్పిరి.

కనుక ఏ ఉపాయముచే మనస్సు నిగ్రహము చెందుచున్నదో అదియే, పైన తెల్పిన అన్ని ఉపాయములకన్నను మేలైన శ్రేష్ఠమైన ఉపాయమగును. ఇందు లేశమైనను సందేహపడనవసరము లేదు. నేను చెప్పినది సత్యమని గ్రహింపుమని ఉపదేశించుచున్నారు.

(సశేషం)

# శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు
## (శ్రీదేవరాజ ముదలియార్)

(గత సంచిక తరువాయి) అనువాదం: జి. శ్రీహరిరావు

ఆ రోజు మాత్రము శ్రీ భగవాన్ మౌనము వహించారు. శ్రీ భగవాన్ మాటలాడక పోవడంతో, ఆమె తన ధోరణిలో యింకో పది నిముషాలు మాట్లాడుతోనే వున్నది. అయినను శ్రీ భగవాన్ మౌనం వీడలేదు. ఇక చేయునది లేక ఆ స్త్రీలు నిరాశతో వెళ్ళి పోయారు.

వాళ్ళు వెళ్ళిపోయిన తరువాత శ్రీ భగవాన్ నాతో యిలా అన్నారు, ''వాళ్ళకు యేమి చెప్పినా లాభం వుండదు. జరిగే దేమిటంటే, ఫలానా వారు ఫలానా అభిప్రాయం వెలిబుచ్చారని వార్తా పత్రికలలో ప్రచురిస్తారు. ఇక దాని గురించి అంతులేని వాగ్వాదాలు మొదలౌతాయి. మౌనంగా వుండటం ఉత్తమం.''

బ్రాహ్మణేతరులు వేదములను ఉచ్చరించడాన్ని శ్రీ భగవాన్ సమ్మతించేవారు కాదు. ఒకసారి ఒకాయన శ్రీ భగవాన్ ''మీరు అర్థం చేసుకోవచ్చు'' అన్న మాటను, ''మీరు ఉచ్చరించవచ్చు'' అని అపార్థం చేసుకున్నారు. వారిని శ్రీ భగవాన్, ''వేదాలను పాటించవచ్చు అన్నాను కానీ పఠించవచ్చు అనలేదు,'' అని సరి చేశారు. నేను దీనిని ప్రత్యక్షముగా వినలేదు కానీ, వేరొకరి ద్వారా ప్రామాణికంగా విన్నాను. ఈ విషయం నాగమ్మగారి లేఖల ద్వారా తెలుసుకోవచ్చును. శ్రీ భగవాన్‌కు 18 సంవత్సరాలుగా

పరిచారకుడుగా వున్న మాధవస్వామి, నిరంతరం వేదపారాయణ వినడం వల్ల తనకు కంఠస్థమైన వాటిని పఠించగలిగే వాడు. ఒకసారి, కొండ మీదకు శ్రీ భగవాన్ ముందుగా నడుస్తూ వేదము వల్లించ సాగాడు. "నేర్చుకున్నావు చాలు వల్లించవద్దు" అన్నారు శ్రీ భగవాన్.

ఈ విషయం నాతో మాధవస్వామే చెప్పాడు. అతని ఉద్దేశంలో, శ్రీ భగవాన్ యిలా చెప్పటానికి కారణం, ఆశ్రమంలో వున్న నిష్ఠాపరులూ, ఆచార మంతులు అయిన బ్రాహ్మణులు నొచ్చు కుంటారని!

అయితే వేదపారాయణ సమయంలో, బ్రాహ్మణేతరులూ, యితర మతస్థులూ అందరు భక్తులతో సహా హాలులో కూర్చొనేవారు. ఇది సనాతన ఆచారానికి వ్యతిరేకమయినా, శ్రీ భగవాన్ దీనికి సమ్మతించే వారు.

ఈ విషయంలో, శ్రీ భగవాన్ అభిప్రాయాలు శ్రీ శివప్రకాశం పిళ్ళేగారు పాడిన ఈ పాటలో చక్కగా వ్యక్తమౌతాయి. "సాంఘిక ఆచారాలను త్యజించడం వల్ల సంక్షోభం యేర్పడుతుంది. ఈ ఆచారాలలో నిక్షిప్తమైన సిద్ధాంతాలను విచారించి గ్రహించడం మంచిది".

సమాజంలో అందరూ సమానంగా వుండాలని కొంతమంది సాంఘిక సంస్కర్తలూ, మార్పు కోరే వారు - వాళ్ళు కమ్యూనిస్టు లయినా ఇతర కోవలకు చెందిన వారలయినా - చేసే ప్రయత్నా లపై శ్రీ భగవాన్ అభిప్రాయ మిట్లా వుండేది: సమాజంలో అందరూ

సమానంగా వుండి-అది ఆర్థికంగా గానీ, ఆరోగ్యపరంగా గానీ - సంతోషంగా జీవించడమనేది యింతకు ముందు జరగలేదు, యిక జరగదు. ఈ సమానత్వమనే మాటలకు నిజంగా అర్థము లేదు. అసమానత్వమే వాస్తవం. అయితే, ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ఎవరైనా నీకంటే భిన్నమైన పరిస్థితులలో వుండి, కష్టాలు పడుతుండి, బాధలో వుంటే వారికి స్వాంతన చేకూర్చి, చేతనయిన సహాయము చేయకూడదని కాదు. తప్పకుండా అందరినీ ప్రేమించి, నీ శక్తి మేరకు ఆదుకోవాలి. అలాంటప్పుడే నీకు నీవు సహాయము చేసుకో గలవు. తోటి మానవులు గానీ, తోటి జీవుల విషయంలో గానీ, ప్రయత్నించి వారి బాధా నివారణకు కంకణం కట్టుకోవాలి. నీ ప్రయత్నం ఫలించినా ఫలించక పోయినా, నీవు ఆధ్యాత్మికంగా పురోగమిస్తావు. అహంకారరహితంగా నిస్వార్థ సేవ చేస్తూ ఈ పని నేను చేయడంలేదు; భగవంతుడు నాతో చేయిస్తున్నాడు. "కర్త భగవంతుడు, నేను ఆయన చేతిలో పనిముట్టును మాత్రమే!" అన్న భావంతో నీ వంతు కృషి చేస్తున్నప్పుడు నీ పురోగతి తథ్యము. పైన చెప్పబడిన విషయాన్ని, శ్రీ భగవాన్ భక్తుల ప్రశ్నలకు సమాధానంగా వరుసగా రెండు రోజులు విశదీకరించారు. శ్రీమతి నాగమ్మగారి లేఖలలో ఈ సంభాషణలు విపులంగా రాయబడినవి.

'జ్ఞానము', 'భక్తి' - వీటిలో యేది ఎక్కువ లాభము చేకూరుస్తుంది? అన్న సంశయాన్ని భక్తులు కొన్ని సందర్భాలలో శ్రీ భగవాన్ ముందుంచే వారు. శ్రీ భగవాన్ ఎప్పుడూ ఒక్కటే చెప్పేవారు. ఏ మార్గంలో పయనించిననూ, సాధకులు చివరకు

జ్ఞానమే గమ్యముగా గుర్తిస్తారు. జనన-మరణ రాహిత్యానికి అది ఒక్కటే మూల మంత్రము. కానీ, ఎవరికి ఏ మార్గముపై నమ్మక ముంటుందో, వారు ఆ మార్గాన్ని ఎంచుకోవచ్చు అని చెప్పేవారు శ్రీ భగవాన్. విచారణ ద్వారా జ్ఞాని ఆత్మ ఒకటే నిజమని గ్రహిస్తాడు. అలాగే, నిజమైన భక్తుడు, సంపూర్ణ శరణాగతి చెంది, అహంకారమును పూర్తిగా నిర్మూలించుకుని నీవే, చివరకు 'నేను కాదు నీవే సత్యము' అనే నిర్ణయానికి వస్తాడు.

గతంలో ఆది శంకరుల వలెనే, శ్రీ భగవాన్‌లో కూడా భక్తీ, జ్ఞానమూ పూర్ణంగా మిళితమై పోయాయనే విషయం మనకు స్పష్టమౌతుంది. ఒకసారి క్రిష్ణ ప్రేమ్ అనే ఆంగ్ల భక్తుడు శ్రీ భగవాన్ దగ్గరకు వచ్చారు. ఆయన అల్మోరా దగ్గర ఒక ఆశ్రమంలో వుంటున్నారు. గొప్ప కృష్ణ భక్తులు: తరువాత వారిని నేను మద్రాసులో కలిసినప్పుడు, నాతో యిలా అన్నారు: "శ్రీ భగవాన్ కేవలం జ్ఞాన స్వరూపమని చాలామంది అంటూ వుంటారు. కానీ నేను వారు గొప్ప భక్తులని భావిస్తాను. ఎప్పుడూ నాతో తీసుకు వెళ్ళి పూజించుకునే కృష్ణుడి ప్రతిమను వారికి చూపించినప్పుడు, శ్రీ భగవాన్ ఆ విగ్రహాన్ని తన చేతులలోకి తీసుకొని చూసి నాకు తిరిగి యిచ్చారు. వారి కళ్ళు అశ్రుపూరితమైనాయి. అది భక్తి కాక మరేమిటి?"

శ్రీ భగవాన్ బోధనలను గురించి మాట్లాడేటప్పుడు, వారు నిరంతరం ఉపవిష్టులై వుండే 'సహజనిష్ఠ' గురించి మాట్లాడి తీరాలి. నిర్వికల్ప సమాధిలో సాధకుడు ఆత్మలో లీనమై పోతాడు.

ఇతరమంతా ఆయనకు అదృశ్యమైపోతుంది. అతనికి కనిపించేది ఆత్మ మాత్రమే. అన్య ప్రపంచం అతనికి పట్టదు. ఆ స్థితిలో సాధకుడు తురీయ స్థితికి చేరుకుని అఖండమైన బ్రాహ్మీక ప్రజ్ఞలో ఉపవిష్టుడై నిలిచిపోతాడు. కానీ, ఆ స్థితిలో వున్నవాడు లౌకిక జీవితమూ, సమాధి స్థితీ, ఏకకాలంలో యెలా గడపగలుగుతాడు? బ్రహ్మజ్ఞానం పొంది ఆత్మావశిష్టుడయిన ధన్యుడు, యితరుల వలె భౌతిక ప్రపంచంలో యెలా మనగలడు?

ఈ విషయాలు నాలాంటి వాడి మేధస్సుకు అందవు. అందు వలన వివరణ కోసం శ్రీ భగవాన్‌ను అభ్యర్థించాను. ఈ వివరణ యివ్వడం అసాధ్యమనీ, కేవలం ఒక జ్ఞానికే ఆ సత్యం అవగత మౌతుందనీ శ్రీ భగవాన్ సెలవిచ్చారు. అయినా అనేక ఉపమానాల ద్వారా నాకు వివరణ యివ్వడానికే ప్రయత్నించారు. ఒక ఉదాహరణ సినిమా! తెరమీద కనిపించేదంతా నిజమని నమ్ముతారు పిల్లలు. అది నిజం కాదని కేవలం తెరమీద బొమ్మ లనీ పెద్దలకు తెలుసు. పెద్దలు ఆ బొమ్మలను తిరస్కరించ నవసరము లేదు కానీ, వాస్తవం కాదని మాత్రము గ్రహిస్తారు. ఆ తెరమీద కొద్దిసేపు కనిపించి మాయమైపోయే బుద్బుదాలనే సత్యం వారికి పూర్తిగా అవగతం.

మనకు కనిపించే దృశ్యాలన్నింటిలో జ్ఞాని కేవలం ఆత్మనే కాంచుతాడనే వారు శ్రీ భగవాన్. మన ఆధ్యాత్మిక గ్రంథాలన్నీ యీ మాటే చెబుతాయి. రెండు సందర్భాలలో, శ్రీ భగవాన్ ప్రత్యేకంగా సహజనిష్ఠను గురించి విపులీకరించకుండా, తమ

స్వానుభవం గురించి మాట్లాడారు. తమ పాత భక్తుడొకాయన దేశంలో వున్న కొన్ని ప్రదేశాలను పర్యటించే యేర్పాటు చేశారు. అనేక కారణాల వల్ల, ఆ పర్యటనకు శ్రీ భగవాన్ నిరాకరించారు. "ఆ ప్రదేశాలకు నేను వెళ్ళి యేమి లాభము? నేనేమీ చూడలే నాయె!" వారెక్కడికి వెళ్ళినా, దేనిని చూసినా తమకు కనిపించేది ఆత్మయే అని వారు స్పష్టంగా తెలియచేశారు.

ఇంకొకసారి బోసుగారి తల్లి వివిధ భోజన పదార్థములు యింట్లో తయారు చేసి తీసుకొని వచ్చి, భోజన శాలలో శ్రీ భగవాన్‌కూ, భక్తులకూ వడ్డించారు. తమ విస్తరాకులో వడ్డింప బడిన, ఆ పలు వంటకాలు యెప్పటి లాగానే శ్రీ భగవాన్ కలిపి వేసి ఒక ముద్దలాగా తినేశారు. నాతో, ఆమెకు అనువాదం చేసి చెప్పమని, యిలా అన్నారు. "కష్టపడి యిన్ని పదార్థాలు యిక నించి చేయవద్దని చెప్పండి. మీకందరకూ అనేక రుచులుంటవి. నాకున్నది ఒకటే రుచి. మీ అభిరుచి భిన్నత్వంలో వుంటుంది, నాకు ఏకత్వంలో వుంటుంది. మీరు చూశారుగా! నేనన్ని కలిపి తింటానని" ఈ రెండు సందర్భాలలో శ్రీ భగవాన్ అన్న మాటలు నాకు బాగా గుర్తు. ఆ మాటలు శ్రీ భగవాన్ చటుక్కున, యెంతో సహజమయిన ధోరణిలో సందర్భసహితంగా ఉపదేశరూపంగా ప్రసాదించారు. ఈ మాటలతో మనకు స్పష్టముగా తెలిసేది ఒక్కటే - శ్రీ భగవాన్ నిరంతరం, జాగృత్, స్వప్న., సుషుప్త్యావస్థలకు అతీత మైన తురీయ స్థితిలోనే ఉపవిష్ఠులై వుంటారనే సత్యము!

(ఈ రచన శ్రీ రమణాశ్రమము ద్వారా ప్రచురింపబడిన 'మై రికలక్షన్స్ ఆఫ్ భగవాన్ శ్రీ రమణ మహర్షి' అనబడే గ్రంథము నుండి అనువదింపబడినది.)

# శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

# రాజ్యలక్ష్మి అమ్మాళ్

**మల్లాది ఫణిమాల**

శ్రీరమణ భక్తురాలైనటువంటి ఎచ్చమ్మాళ్ గారి చెల్లెలు వేణు అమ్మాళ్ మనవరాలే రాజ్యలక్ష్మి అమ్మాళ్. రాజ్యలక్ష్మి అమ్మాళ్‌కు మూడేళ్ల వయసులోనే శ్రీరమణులను దర్శించుకునే భాగ్యం కలిగింది. వారు 1923లో, మూడేళ్ల పసిపాపగా ఉన్నప్పుడు తొలిసారిగా రమణాశ్రమం వెళ్లడం జరిగింది. వారి అమ్మమ్మ గారైనటువంటి వేణు అమ్మాళ్ గారు శ్రీ రమణాశ్రమంలో పనిచేసే వారు. ఉదయాన్నే వారితో పాటు రాజ్యలక్ష్మి అమ్మాళ్‌ను ఆశ్రమానికి తీసుకువెళ్లి, సాయంత్రం ఆశ్రమం పని పూర్తయ్యాక తిరిగి ఇంటికి తీసుకు వచ్చేవారామె. ఈ విధంగా భారతదేశపు ఆధ్యాత్మిక మేరువులలో ఉత్తములైనటువంటి శ్రీ రమణులను అతి చిన్న వయసులోనే దర్శించి తరించే సదవకాశం రాజ్యలక్ష్మి అమ్మాళ్‌కు ఈశ్వరానుగ్రహం చేత కలిగినది.

శ్రీ రమణులు రాజ్యలక్ష్మి అమ్మాళ్‌కు పసితనంలో తమిళం, సంస్కృతం, తెలుగు అక్షరాల దగ్గర్నుంచి ఎంతో ఓర్పుతో నేర్పించారు. సంస్కృతంలో రమణులు రాజ్యలక్ష్మి అమ్మాళ్‌కు నేర్పించిన మొట్టమొదటి శ్లోకం ఉపదేశసారంలోనిది. ఒక శ్లోకం నేర్చుకున్న రాజ్యలక్ష్మి అమ్మాళ్‌కు ఉపదేశసారంలోని 30 శ్లోకాలు నేర్చుకోవాలని తీవ్రమైన కోరిక కలిగింది. త్వరిత కాలంలోనే అన్ని

శ్లోకాలు కంఠస్థం చేసి, శ్రీరమణుల వద్ద కేగి, వారి ముందు అన్ని శ్లోకాలు పాడి వినిపించారు, రాజ్యలక్ష్మి. శ్రీరమణులు ఎంతో సంతోషించి రాజ్యలక్ష్మి అమ్మాళ్‌కు శ్రీ శుద్ధానంద భారతి గారు తమిళంలో రచించినటువంటి 'రమణ విజయం' అనే పుస్తకాన్ని బహుమానంగా ఇచ్చారు. బహుమానంగా ఇచ్చిన ఈ పుస్తకం మీద రాజ్యలక్ష్మి అమ్మాళ్ పేరు కూడ వ్రాసి మరీ ఇచ్చారు. శ్రీ శుద్ధానంద భారతి గారు రచించినటువంటి ఈ గ్రంథంలో శ్రీ రమణులు పాతాళలింగం వద్ద నివాసం గురించి ఎంతో చక్కగా వ్రాయబడి ఉంది. అది చదివాక అసలు రమణులు ఏర్పరచుకున్న పాతాళ లింగ ప్రదేశం ఎలా ఉంటుందో అనే కుతూహలం రాజ్యలక్ష్మి అమ్మాళ్‌లో మొదలైంది.

పాతాళలింగ ప్రదేశం చూడటానికి ఒకరోజు రాజ్యలక్ష్మి అమ్మాళ్ బయలు దేరి వెళ్లారు. పాతాళ లింగంలో ఊహించలేనన్ని గబ్బిలాలు ఎగురుతూ ఉండడాన్ని ఆమె గమనించారు! అంతేగాక స్వల్పంగా దుర్గంధం కూడా ఆ ప్రదేశాన్ని ఆవరించి ఉండటాన్ని చూశాక ఆమె లోపలికి వెళ్లడానికి సాహసించలేకపోయారు. అక్కడి నుంచి శ్రీ రమణాశ్రమం తిరిగి వచ్చాక ఆమె శ్రీ భగవానులతో ఇలా అన్నారు.

“భగవాన్, నేను పాతాళలింగం వద్ద కొన్ని నిముషాలు కూడా ఉండలేకపోయాను. మీరు అక్కడ ఉండటమే కాకుండ అంత తీవ్రమైన తపస్సు ఎలా చేయగలిగారు భగవాన్?” అని ఆమె శ్రీరమణులను ప్రశ్నించారు. రాజ్యలక్ష్మి అమ్మాళ్ అడిగిన ప్రశ్నకు

రమణులు, "రాజ్యలక్ష్మి, అసలు అక్కడ ఉన్నట్టే నాకు ఎఱుక లేదు. ఇతరులు చెప్పినప్పుడే అక్కడ ఉన్నాను అన్న సంగతి నాకు తెలిసింది" అని అన్నారు.

దీనిని బట్టి వారికి పాతాళ లింగం వద్ద ఉన్న రోజుల్లో దేశ కాలాల స్పృహ లేనేలేదని స్పష్టం అవుతోంది. మహర్షిది వర్ణనాతీత మైన దైవిక మూర్తి. శ్రీరమణుల చుట్టూ ఉండే పునీతమైన వాతావరణం వల్ల వారి పాదాల చెంత చేరిన భక్తులు అవాక్కయ్యే వారు. వారు పలికే ప్రతి పలుకును వ్రాసుకోవచ్చు... అచ్చు కూడా వేయించుకోవచ్చు కానీ వారి సన్నిధి సుగంధాన్ని, ఆయన ఆధ్యాత్మికతని వర్ణించడం ఎవరితరం!! మహర్షి సన్నిధిలో కూర్చున్నప్పుడు వారి మధురమైన గొంతును, జ్యోతిర్మయాలైన ఆ నేత్రాలను గమనిస్తూ మంత్రముగ్ధరాలై కూర్చుండి పోయేవారు రాజ్యలక్ష్మి గారు.

రాజ్యలక్ష్మి అమ్మాళ్ శ్రీరమణులను 'తాత' అని సంబోధించే వారు. శ్రీ రమణులను 'తాత' అంటూ సంబోధించకూడదని కొందరు భక్తులు అనడం విని భగవాన్ కల్పించుకుని ఈమె పసితనం నుంచి ఆశ్రమంలోనే ఉండి పెరిగింది కాబట్టి రాజ్యలక్ష్మి నన్ను 'తాత' అని పిలవడం తప్పు కానే కాదని అన్నారు. శ్రీ రమణుల వాత్సల్యము మాటలకు అందనిది. ఇలా వారు పలికే ప్రతి పలుకు అవధులు లేని వాత్సల్యమును, నిత్య సత్యాంశాన్ని కలిగి ఉండేది. రాజ్యలక్ష్మి అమ్మాళ్ పాఠశాలలో చదువుకొనే రోజుల్లో

ఆడపిల్లలు అందరూ కోలాటం ఆడేవారు. రాజ్యలక్ష్మికి కూడా కోలాటం ఆడడం అంటే ఎంతో ఆసక్తిగా ఉండేది. కానీ ఆమె వద్ద కోలాటం కఱ్ఱలు ఉండేవి కావు. ఆమె తన అమ్మమ్మను ఎంత అడిగినా, కోలాటం కఱ్ఱలు కొనివ్వడానికి ఆమె ఒప్పుకోలేదు! ఒక రోజు ఏడుస్తూ రాజ్యలక్ష్మి రమణుల వద్దకు చేరి ఈ విషయాన్ని వారికి చెప్పింది. శ్రీరమణులు వెంటనే మాధవస్వామిని పిలిచి ఒక చెట్టు కొమ్మని తీసుకు రమ్మన్నారు. మాధవస్వామి కొమ్మను తెచ్చి ఇచ్చిన వెంటనే శ్రీరమణులు చూడటానికి ఎంతో అందంగా ఉండే రెండు కోలాటం కఱ్ఱలను తమ చేతితో చెక్కి రాజ్యలక్ష్మి అమ్మాళ్‌కు బహుకరించారు. శ్రీరమణులు ప్రేమ, కరుణ, జాలి, వాత్సల్యం.... వీటన్నింటికీ నిలువెత్తు నిదర్శనం. పసితనంలోనే రాజ్యలక్ష్మి శ్రీ రమణుల వద్ద ఇవన్నీ అనుగ్రహంగా పొందిన భాగ్యశాలి.

ఒకసారి చిన్న పిల్లగా ఉన్నప్పుడు రాజ్యలక్ష్మి అమ్మాళ్ వంట ఆట ఆడుతూ చిన్న చిన్న బెడ్డలను వండి శ్రీరమణులకు అన్నంలా స్వీకరించమని ఇచ్చింది. వారు ఆ బెడ్డలను తీసుకుని నోట్లో వేసుకుని తింటున్నట్టు నటించారు. రాజ్యలక్ష్మి అమ్మాళ్ గారి అమ్మమ్మ వేణు అమ్మాళ్ గారు వచ్చి అడ్డుపడినప్పుడు, శ్రీరమణులు, "పసిబిడ్డ నాకు ఆహారాన్ని సంతోషంగా సమర్పిస్తు న్నప్పుడు ఆ చిన్నపిల్లకు ఆశాభంగం కలిగించలేను కదా! అందుచేతనే ఆ బెడ్డలను నోట్లో వేసుకుంటున్నాను!" అన్నారు. మరోసారి శ్రీ రమణుల పక్కనే కూర్చుని భోజనం చేస్తున్నప్పుడు

రాజ్యలక్ష్మికి ఒక వంటకం ఎంతో నచ్చింది. మరి కొంచెం తిందా మనే ఆలోచనతో వేణు అమ్మాళ్ గారిని ఇంకొంచెం వడ్డించమని అడిగారామె. కానీ అమ్మమ్మ అంగీకరించకపోగా వడ్డించనని తేల్చి చెప్పేసింది. అదే వంటకాన్ని శ్రీ భగవాన్‌కి ఇంకొంచెం వడ్డించ బోయిందామె. కానీ వారు నిరాకరించారు. నిరాకరించడమే కాకుండా పసిబిడ్డకి ఏది వర్తిస్తుందో తనకి కూడా అదే వర్తిస్తుంద న్నారు శ్రీ భగవానులు. ఇలా అనేక సందర్భాలలో శ్రీ రమణులు వారి కరుణతో, వాత్సల్యంతో పసిబిడ్డ అయిన రాజ్యలక్ష్మి మనసు మీద చెరగని ముద్ర వేశారు.

శ్రీ రమణాశ్రమంలో శ్రీ రమణుల సమక్షంలో గడిపిన ప్రతి నిమిషం రాజ్యలక్ష్మికి కలిగిన ఆనందం ఎంతో విశిష్టమైనదిగా, అనిర్వచనీయమైనదిగా ఆమెకు అనిపించేది. ఏ నేపథ్యంలోనైనా ఏ విషయాన్ని గూర్చి అయినా శ్రీరమణులు క్లుప్తంగా, దేదీప్యంగా, దివ్యంగా మాట్లాడేవారు. వారి సమక్షంలో కూర్చున్నప్పుడు రాజ్యలక్ష్మికి కాల గమనమే తెలిసేది కాదు. ఆకాశంలో ఎగిరి పోయే పక్షి వలె ఏదో స్వేచ్ఛ మరియు సంతోషం ఆమెకు అనుభవం అయ్యేవి.

శ్రీరమణుల సాన్నిధ్యంలో భక్తుల అంతరంగాలలో దైవీకమైన ఆనందం పున్నమి చంద్రుని వలే ఉందయించేదన్న విషయం అందరికీ సుపరిచితమే.

1950 ప్రారంభంలో శ్రీ రమణులు తీవ్రంగా అస్వస్థులైనారు. ఆ రోజుల్లో రాజ్యలక్ష్మిగారు లక్నోలో ఉంటుండేవారు. వేణు

అమ్మాళ్ లక్నో వచ్చి మనవరాలిని చూసి అక్కడనుండి కాశీకి కూడా వెళ్ళడానికి శ్రీరమణులను అనుమతి కోరారు. కాశీలో గంగా స్నానం ఆచరించేటప్పుడు తన తరపున కూడా తర్పణం చేయమని శ్రీ రమణులు రాజ్యలక్ష్మి గారి అమ్మమ్మకు చెప్పారు. వేణు అమ్మాళ్ మనవరాలి వద్ద కొంతకాలం ఉండి అక్కడ నుండి కాశీకి వెళ్లడం జరిగింది. శ్రీరమణుల సూచన మేరకు గంగాస్నానం చేస్తున్నప్పుడు శ్రీరమణులు తమ తరపున కూడా తర్పణం ఇవ్వమని కోరడం జ్ఞప్తికి వచ్చింది. గంగాస్నానం చేస్తున్నప్పుడు వేణు అమ్మాళ్ గారికి ఎవరో ఆకాశం వైపు చూడమని సూచించారు. ఆమె ఆ దిశగా దృష్టి సారించారు. ఆకాశంలో ఒక దివ్యమైన జ్యోతి పయనిస్తున్నట్లు ఆమెకు కనిపించింది. సరిగ్గా శ్రీ రమణుల మహా నిర్యాణం అదే సమయంలో జరిగింది. శ్రీరమణుల వారి అపార కరుణ, భక్తుల పట్ల వారికి గల ప్రేమానురాగాలు తలచుకుంటే రాజ్యలక్ష్మి గారికే కాదు, అశేష రమణ భక్త లోకానికి కళ్ళు చెమ్మగిల్లుతాయి!!

శ్రీ రమణ మహర్షుల వారు రాజ్యలక్ష్మి అమ్మాళ్ గారిలో నాటిన ప్రశాంతత ఆమెలో ఎప్పటికీ నిలిచిపోయింది.

**శరణాగత భరణాదర మరుణాచల వాసం**
**తరుణారుణ కిరణావలి జయపండిత**
**భాసం భవసాగర తరణావహ**
**చరణాంబుజపోతం ప్రణమామ్యహ**
**మనకకృద్భువి రమణాహ్వాయమేతం**

*మూలం -- శ్రీరమణాశ్రమ లేఖలు*

# Overcoming Fear

Talk 16

Dr K Subrahmanian

*vedanta vakyeshu sadaa ramanto*
*bhikshannamatreNa cha tushtimantah*
*vishokavantah karanaikavanthah*
*kaupinavantah khalu bhagyavanthah*

Shankara says the happiest people are those who wear the minimum of clothes; they wear only a *kaupina*. *Kaupinavantah kalu bhagyavantha* - such people are very lucky. Fortunate are the people who live on a little *bhiksha*. Such people depend on very little food and very little clothing. *Vedanta vakyeshu sada ramantah* - they are always supremely happy because their mind is always focused on *vedantavakya*. These people also have no *shoka* of any kind, whatsoever.

When we read this, we are greatly impressed; but when it comes to actually practising it, we hesitate. We say that such things are all right for the Shankaracharya, but not for us. We don't ask ourselves, "Why not?" This is the problem. We don't have time to sit down and find out why we are doing what we are doing. The moment we have a desire, we want to fulfil it. There is a profound truth in what Shankara said. After all, what is it we need in life? We require only two square meals a day and a place to sleep. If someone tells us, "I will give you two square meals - two sumptuous meals - every day for the rest of your life," will we be satisfied? We won't be because we

always want more. For example, when we have a job, we say, “When I retire, if I get a pension of one thousand rupees, it is all right.” When we actually get a pension of one thousand rupees, however, we are not happy, because we were getting a salary of three or four thousand earlier. We are always afraid that we may have to go to other people in case we need some more money, and therefore, we tell ourselves, “I must have money. I should have something so that I can make use of it in case of an emergency.” From morning till evening, we spend our time thinking about the money we have. We are afraid that something may happen and that we may lose it. Therefore, we cling to it.

Similarly, we are afraid of losing relationships. Even when things are normal, we are afraid that something might happen to break it. So, what is happening is that every day, we have as our constant companion - sometimes, even in our dreams - fear. We are afraid to go to the office because we are afraid of what might happen to us there. We leave our home and we are afraid that we might miss the bus or train. When we are asked to do something, we are afraid that we might not be able to do it. Somebody takes ill in the family, and we are afraid that the person might die. I become ill myself, then I am afraid that I might die. Our whole life is based on fear; fear of losing our life, property, children, and at a higher level, fear of losing our peace of mind. This fear can be physical or psychological.

Every human being is afraid of something or the other. Is it possible for somebody to be free of fear? What do

